# దిగ్గజాల పోరులో గెలుపెవరిదో...?

- నేడే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలకు నామినేషన్
- ఈ నెల 28న ఐఎంఏ హాల్లో పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 314మంది ఓటర్లు
- ఇప్పటికే ప్రచారంలో జిల్లాను చుట్టివచ్చిన ప్రత్యర్థులు
- సాధారణ ఎన్నికలను తలపిస్తున్న ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు



**కొత్తగూడెం, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

సాధారణ ఎన్నికలను తలపించేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. గతంలో ఏకగ్రీవంగా వస్తున్న ఈ ఎన్నికలు ఈ సారి ప్రత్యక్ష పోటీకి దారితీయడంతో దిగ్గజాల పోరులో గెలుపు ఎవరిదోనన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా జిల్లాలో నడుస్తోంది. కాగా ఈ ఎన్నికలకు సంబంధించిన మొదటి ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ నేడు ప్రారంభం కానున్నది. ఈ నెల 28న కొత్తగూడెం పట్టణంలోని స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరగనున్నట్టు ఖమ్మం జిల్లా మాజీ కమిటీ అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్యసంఘం ఎన్నికల అధికారి గేల్లా జగన్మోహన్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 314 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష స్థానానికి పల్లపోతు వాసు, దార రమేష్ బరిలో నిలిచారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ జిల్లా సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ఎన్నికల బరిలో నిలిచిన ఇరువురు ప్రత్యర్థులు కూడా జిల్లాలోని అన్ని మండలాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. మండల కమిటీలతో ప్రత్యేక సమావేశాలు సైతం నిర్వహించి ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే సంఘం బలోపేతానికి చేపట్టే కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేశారు.

**చర్చలు విఫలం... పోటీకి సై...**


సాధారణంగా ఆర్యవైశ్య సంఘానికి ఎన్నికల ప్రక్రియ లేకుండానే సంఘంలోని సీనియర్లు, సంఘం పెద్దలు కలిసి ఒక ఏకాభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకునే సాంప్రదాయం ఉండేది. కానీ అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన అనంతరం ఈ సంఘానికి జరిగిన ఎన్నికలను ఆ సంఘంలోని పెద్ద మనుషులు జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు ఇరు వర్గాలను సముదాయించి ఏకగ్రీవం చేసేందుకు విశ్వప్రయత్నం చేసారు. పెద్ద మనుషులు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్తితి ఏర్పడింది. 3వ దఫా జరుగుతున్న ఎన్నికల బరిలో నిలుచున్న ఇరువురు అభ్యర్థులు తగ్గేదేలేదంటూ పోటాపోటీగా బరిలో నిల్చున్నారు. దీంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందోనన్న చర్చ ఇప్పుడు జిల్లాలో నెలకొన్నది.




### అత్యవసర వైద్య సేవలకు కేరాఫ్‌గా

## శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

- రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ యువనాయకుడికి గాయం
- అశ్వారావుపేటలోని గుర్రాలచెరువు వద్ద ఘటన
- చిటికన వేలు చీల్చుకుని బయటకు వచ్చిన ఎముక
- అత్యవసర చికిత్స చేసి కాపాడిన డాక్టర్ శైలేష్‌కుమార్
- ట్రామా, ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, అన్ని రకాల ఫీవర్ కేసుల్లో టాప్
- శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్



**కొత్తగూడెం, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

క్రిటికల్ కేర్ కేసులు, ఎమర్జెన్సీ కేసులతో పాటు యాక్సిడెంటల్ కేసులకు అత్యాధునిక పద్ధతుల్లో కొత్తగూడెం గుమ్మంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు అందిస్తూ అందరి చేతా ప్రశంసలు అందుకుంటోంది శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్. వైద్య రంగంలో ఎంతో ఆపార అనుభవం ఉన్న వైద్య బృందంతో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలైన కృష్ణ, వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ, కోదాడ, ములుగు తదితర ప్రాంతాల ప్రజలతో నేరుగా సంబంధాలను పెంచుకుంటూ వందలాది ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత దక్కించుకుంది. ఆస్పత్రి చరిత్రలో మరో ఘనత సాధించింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎంపిటిసి వేముల భారతి భర్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వేముల ప్రతాప్ ఫంక్షన్ నిమిత్తం టెంటు సామాన్లు మాట్లాడి సాయంత్రం సమయంలో గుర్రాల చెరువు నుంచి తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనంపై పయనమయ్యాడు. కాగా సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ... ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనదారుడు ప్రమాదవశాత్తూ వచ్చి ఢీకొట్టడంతో కాలి చిటికెన ఎముక చీల్చుకుని బయటకు వచ్చింది. దీంతో హుటాహుటిన చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని బైపాస్‌లో గల శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు తీసుకురాగా, వెంటనే పరీక్షించిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్ అత్యవసర చికిత్స అందించి దాదాపు గంట పాటు ఆపరేషన్ చేసి తిరిగి ఎముకను సరిచేశారు. కాగా కాలి వేలును తిరిగి నయం చేసిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్‌కు వేముల ప్రతాప్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎన్.శైలేష్‌కుమార్ మాట్లాడుతూ... అతి తక్కువ ధరలకే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ పేదలకు ఆరోగ్యం పంచుతున్నామని తెలిపారు. క్రిటికల్ కేసులు, జనరల్ సర్జరీలు, ఆర్థోపెడిక్ కేసులతో పాటు అన్ని రకాల జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు, హెర్నియా, గర్భసంచి, ఫైల్స్, 24గంటల కడుపులో నొప్పి, అన్ని రకాల ఎముకల సంబంధిత వ్యాధులకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, అత్యవసర వైద్య సేవలు ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం వాసులకు కార్పొరేట్ స్థాయిలో అందించాలన్న సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రిలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాటు నిరుపేదలకు దాదాపు ఓపీ ఫీజులు లేకుండా కేవలం నామమాత్రపు ఖర్చుతో చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## అయోధ్య రామమందిర ఘట్టాలను పోస్టల్ స్టాంప్ రూపంలో లభ్యం

**కొత్తగూడెం, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

అయోధ్యలో రామమంణరం ప్రనర్నిర్మాణం తర్వాత భారత ప్రభుత్వ పోస్టల్ శాఖవారు రామ జన్మభూమి పేరు మీదుగా సాక్షాత్తు అయోధ్యలో రామమందిర నిర్మాణం నమూనాలలో పోస్టల్ స్టాంపులను ఆవిష్కరించారు. ఈ స్టాంపులో రామాయణంలోని అనేక ఘట్టాలు, ఇతివృత్తాలు ఉన్నాయి. శ్రీరామనవమి సంధర్భంగా ఈప్రత్యేకమైన స్టాంప్స్ కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్నాయి. ఒక షీటు ఖరీదు 100 రూపాయాలు మాత్రమే. కావాల్సినవారు కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ మాష్టారు, సిబ్బందిని గాని సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పోస్ట్ మాస్టర్ సంతోష్ కుమార్, వీరన్న, శివకుమార్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.